పెన్ పవర్
10 YEAR ANNIVERSARY 2014 - 2024
తెలంగాణ రౌండప్
మంగళవారం 3 డిసెంబర్ 2024 పేజీలు 8

సీఎంగా తొలిసారి 'గజ్వేల్'లో రేవంత్ రెడ్డి పర్యటన...

# కోకాకోలా ప్లాంట్ ప్రారంభం

- సిద్దిపేట జిల్లా బండతిమ్మాపూర్‌లో ఫ్యాక్టరీని ప్రారంభించిన సీఎం
- ప్లాంట్ అంతా కలియదిరిగిన ముఖ్యమంత్రి
- కూల్ డ్రింక్ తయారీ వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం

-2 లో



- కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ చదువుపై తీవ్ర ఒత్తిడితో మృతి చెందినట్లు పేరెంట్స్ ఫిర్యాదు..
- తల్లిదండ్రుల ఫిర్యాదుతో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్‌పై బాచుపల్లి పోలీసులు కేసునమోదు..
- నిజామాబాద్‌కి చెందిన ప్రజ్ఞారెడ్డి(18) ప్రగతినగర్ హాస్టల్ రూమ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య..
- ప్రగతినగర్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాల హాస్టల్‌లో ఈ దుర్ఘటన..
- గత ఆగష్టు 1న దుండిగల్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలలోనూ ఇంటర్ 1 ఇయర్ విద్యార్థి సూసైడ్..
- అనుమతుల్లేని దుండిగల్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలలో ఆగష్టు 1న నిఖిల్(16) ఉరేసుకుని మృతి
- ప్రగతినగర్‌లోనూ అదేసీన్ రిపీట్ ఉరేసుకుని మృతిచెందిన విద్యార్థిని ఆసుపత్రికి తరలింపు..
- ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాల విద్యార్థుల సూసైడ్ పై.. విచారణకు విద్యార్థి సంఘాలు డిమాండ్..

కళాశాల అద్దాలు ధ్వంసం చేస్తున్న విద్యార్థిని బంధువులు..



# చదువుకోసం వెళితే.. చావు తప్పదా..?

## బాచుపల్లి ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలలో.. మరో విద్యార్థిని సూసైడ్..

ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థుల ఆత్మహత్యలు పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి.. కళాశాల యాజమాన్యం పొంతన లేని సాకులతో తల్లిదండ్రులను బురిడి కొట్టిస్తున్నారని సోమవారం ప్రజ్ఞారెడ్డి సూసైడ్‌తో స్పష్టమైంది.. ఇదే ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాల దుండిగల్ (అనుమతుల్లేని) బ్రాంచిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న నిఖిల్ (16) ప్యాంట్ నచ్చలేదని గత ఆగష్టు 1న ఉరేసుకుని మృతి చెందిన విషయంలో..!కళాశాల యాజమాన్యం బుకాయించి, తల్లిదండ్రులను నమ్మించారు..తాజాగా ప్రగతినగర్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న ప్రజ్ఞారెడ్డి(18) సోమవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. లక్షలు ఖర్చుపెట్టి కళాశాలలో చేర్పిస్తే..! సదరు కళాశాల యాజమాన్యం చదువులపై ఒత్తిడితో విద్యార్థులను బలిగొంటుందని విమర్శలు వస్తున్నాయి.. మేడ్చల్ జిల్లా క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 2:

ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలలో మృతిచెందిన విద్యార్థిని ప్రజ్ఞారెడ్డి.. ఫైల్ ఫోటో..



- విద్యార్థుల జీవితాలకు "ఇంపల్స్ కళాశాల" మరణ శాసనాలు..
- బాచుపల్లిలో వరుసగా రెండో నెలలో కూడా నమోదైన విద్యార్థి ఆత్మహత్య..
- ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలలో 4 నెలల్లో రెడో ఆత్మహత్య..
- పొంతన లేని సాకులు చెబుతున్న యాజమాన్యం, ప్రిన్సిపల్..

-2లో

---

## మావోయిస్టుల మృతదేహాలను

# భద్రపరచండి..



- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది..
- ఉన్నత న్యాయస్థానానికి తెలిపిన పౌరహక్కుల తరపు న్యాయవాది..
- కనీసం కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టమ్‌కి తరలించారని కోర్టుకి వివరణ..

-5లో

# ప్రభుత్వ భూమిలో.. అక్రమ కట్టడం..

- దుండిగల్ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన బీజేపీ నేత పీసరి కృష్ణారెడ్డి..
- 70 ఏళ్ళుగా వ్యవసాయం చేసిన లావణ్ పట్టా భూమి రైతుల పేరు మీదకి ఇవ్వని సర్కార్..
- కార్పోరేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వ భూములు ధారాదత్తం చేస్తున్నారని కృష్ణారెడ్డి ఆగ్రహం..
- రైతులకు పట్టా పాసు బుక్కులు ఇవ్వలేని రెవెన్యూ అక్రమార్కులకు ధరణీ రిజిస్ట్రేషన్‌లు..

- దుండిగల్ మండలం బౌరంపేట్ సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూమిలో భారీ నిర్మాణంపై ఫిర్యాదు..
- ఎలాంటి అనుమతులు తీసుకో కుండా రెండెకరాల ప్రభుత్వ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణం..
- రెవెన్యూ ఎన్ఓసి, మున్సిపల్ పర్మిషన్‌పై సమాచార హక్కు చట్టం కింద కమిషనర్‌కి దరఖాస్తు..
- సమాచారం కోరినప్పటికీ స్పందించని మున్సిపల్ కమిషనర్ అంటూ కృష్ణారెడ్డి ఆరోపణలు..

-4లో



# చదువుకోసం వెళితే.. చావు తప్పదా..?



**కార్పోరేట్ కళాశాల ముసుగులో విద్యార్థుల చావులు ప్రశ్నార్థకంగా తయారయ్యాయి.. కళాశాల యాజమాన్యం చెప్పే సాకులకు, విద్యార్థుల మరణాలకు పొంతన లేకుండా పోతోంది.. కళాశాల నిర్వహణకు అనుమతులు తీసుకున్నా..! తీసుకోక పోయినా..! అడిగే వారు ఉండకపోవడం ఒక వంతైతే..! కాసుల కక్కుర్తితో, రెసిడెన్షియల్ కాలేజి నిర్వహణకు..! కనీస నిబంధనలు కూడా పాటించక పోవడం, సంబంధిత విద్యాశాఖ అధికారుల అండతోనే తప్పుడు కళాశాలలు కొనసాగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.. రెసిడెన్షియల్ కళాశాల యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థుల పట్ల అత్యంత శ్రద్ధ వహించాలి.. లక్షల్లో ఫీజులు వసూళ్ళు చేస్తున్న కళాశాల యాజమాన్యం, వార్డెన్‌లు, నైట్ వాచ్‌మెన్‌లతో విద్యార్థులపై నిఘాపెట్టాలి..! కానీ మరీ ఆత్మహత్యలకు పాల్పడే విధంగా కూడా నిఘా ఉండ కూడదేమో.. నాడు దుండిగల్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాల విద్యార్థి నిఖిల్(16) సూసైడ్.. నేడు ప్రగతినగర్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాల విద్యార్థిని ప్రజ్ఞారెడ్డి(18) ఆత్మహత్య పెద్దగా తేడా ఏమి లేదు.. ఉరేసుకున్న ఎవరైనా కొద్దిసేపట్లోనే ప్రాణాలు కోల్పోతారు.. అయితే కళాశాల నిర్వాహకులు కాపాడటానికి ఆసుపత్రికి తరలించామనే సాకుతో..! ఆసుపత్రికి తరలించి పేరెంట్స్‌కి సమాచారం ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది.**

- మొదటి పేజి తరువాయి

బాచుపల్లి ప్రగతినగర్‌లోని ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ జూనియర్ కళాశాలలో ఎంపిసి సెకండ్ ఇయర్ చదువుతున్న ప్రజ్ఞారెడ్డి అనే విద్యార్థిని సోమవారం అకస్మాత్తుగా ఆత్మహత్యకు పాల్పడటం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.. నిజామాబాద్ జిల్లాకు చెందిన రఘురాం రెడ్డి కుమార్తె ప్రజ్ఞారెడ్డి బాచుపల్లి ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలలో, సోమవారం ఉదయం తరగతులు నిర్వహిస్తుండగా 9:00 గంటల ప్రాంతంలో క్లాసు మధ్యలో నుంచి వ్యక్తిగత సమస్య అంటూ..! హాస్టల్‌లోని తన రూమ్‌కి వెళ్లి తలుపులు మూసేసి బెడ్‌షీట్‌తో ఫ్యాన్‌కి ఉరేసుకున్నట్లు..! కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ వెంటనే దగ్గరలోని ప్రసాద్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ చెప్పినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.. దీనంతటికీ కారణం చదువుపై తీవ్ర ఒత్తిడితో వేదింపులకు పాల్పడ్డారని మృతురాలు

విద్యార్థిని తల్లిదండ్రులు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.. పేరెంట్స్ ఫిర్యాదు మేరకు కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్‌పై కేసునమోదు చేసినట్లు బాచుపల్లి పోలీసులు తెలిపారు..

### సీఎంగా తొలిసారి 'గజ్వేల్'లో రేవంత్ రెడ్డి పర్యటన...

## కోకాకోలా ప్లాంట్ ప్రారంభం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తొలిసారిగా ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించారు. ఆయన ఇవాళ సిద్దిపేట జిల్లాలో కోకాకోలా గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఇందుకోసం ఆయన మాజీ సీఎం నియోజకవర్గంలో పర్యటించారు. సిద్దిపేట జిల్లాలోని బండతిమ్మాపూర్‌లో హెచ్ఎస్ఎస్‌బీ కోకాకోలా ఫ్యాక్టరీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో

మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, కోకాకోలా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్లాంట్‌ను ప్రారం భించిన అనంతరం అంతా కలియదిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు.



## వాజేడు ఎస్ఐ ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమా?.. గొడవపడ్డ అమ్మాయి ఎవరు.?




**హైదరాబాద్ పెన్ పవర్:**ములుగు జిల్లా వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్ ఆత్మహత్య కలకలం రేపుతోంది. ఏటూరు నాగారం మండల పరిధి ముళ్లకట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్‌లో డిసెంబర్ 2న తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ఎస్ఐ సూసైడ్ చేసుకున్న సంగతి తెలిసిందే. సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు జిల్లా ఎస్పీ శబరీష్. ఘటన జరిగిన రూం నంబర్ 107 లో ఆధారాలు సేకరించారు ఫోరెన్సిక్ నిపుణులు. వ్యక్తిగత కారణాలే %బా×% ఆత్మహత్యకు కారణమని.. ప్రత్యేక అధికారిని విచారణ అధికారిగా నియమిస్తున్నామని చెప్పారు ఎస్పీ శబరీష్ . విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. మరో వైపు ఆత్మహత్య చేసుకున్న గది ముందు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు ఎస్సై కుటుంబ సభ్యులు.

**ఆ అమ్మాయి ఎవరు.?**

డిసెంబర్ 2న హరిత రిసార్ట్ లో ఉదయం 6 గంటలకు డ్రైవర్ కి కాల్ చేసి తనను పికప్ చేసుకోవాలని ఎస్సై హరీశ్ చెప్పాడు. డ్రైవర్ వచ్చే సరికి తుపాకీతో కాల్చుకున్నాడు హరీశ్. ఆత్మహత్య చేసుకున్న ఎస్ ఐ హరీశ్ ది జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం వెంకటేశ్వర్ల గ్రామం. 2020 బ్యాచ్ కు చెందిన హరీశ్ కు ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. అయితే ఎస్సై హరీశ్ వేరే అమ్మాయిని ప్రేమిస్తున్నాడని.... సూసైడ్ చేసుకున్న రోజు ఆ అమ్మాయి రిసార్ట్ కు కూడా వచ్చినట్లు తెలుస్తోంది. ఆ అమ్మాయితో హరీశ్ గొడవపడ్డాడని.. తనను వదలిపెట్టాలంటూ రిక్వెస్ట్ చేశాడని .. ఆమె ససేమిరా అనడంతోనే మనస్తాపానికి గురై సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చర్చజరుగుతోంది. ఇంతకీ ఆ అమ్మాయి ఎవరు..? వారి మధ్య గొడవేంటి.?ఇది ఎంత వరకు నిజమనేది తెలియాల్సి ఉంది..

# సామాన్యులు ఎప్పుడూ.. సమిధలేనా..?



బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నేత కామ్రేడ్ కీలుకాని లక్ష్మణ్..




కుత్బుల్లాపూర్ సర్కిల్-25 ఉప కమిషనర్‌తో బాధితుల తరపున మాట్లాడుతున్న కీలుకాని లక్ష్మణ్..

- **రోడ్డు పక్కన జీవించే కుటుంబం..రహదారి విస్తరణ లో గూడును కోల్పోయిన అభాగ్యులు.. నెలరోజులు గడిచినా అధికారులకు, ప్రజాప్రతినిధులకు పట్టింపులేదా..?**
- **ఓవైపు తన ముగ్గురు పిల్లలతో ప్లాస్టిక్ కవర్‌లను కప్పుకుని జీవనం కొనసాగిస్తున్న వైనం..**
- **మరోవైపు ఐదేళ్ళ క్రితమే అనారోగ్యంతో భర్త చనిపోగా దరఖాస్తు చేసుకున్నా పెన్షన్ గతిలేదు.**
- **సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ప్రజావాణిలో ఫిర్యాదు..**

**సామాన్యులే సమిధలుగా మారుతున్నారు.. ఎందుకంటే నేతలకు, అధికారులకు వాళ్ళు ముడుపులు చెల్లించుకోలేరు కాబట్టి.. పేదలు అంటే ఎప్పుడూ చిన్నచూపు చూడటం కొత్తేమి కాదు.. బడాబాబులకు ఫార్చ్యూనర్ కార్లలో తిరిగే మాయగాళ్ళకే ప్రభుత్వ పథకాలు సకాలంలో అందుతాయి అనడంలో అతిశయోక్తి కాదు.. కలెక్టర్‌లకి సిఫార్సులు చేయించి ప్రభుత్వ భూముల్లో లక్షలు వెచ్చించి కబ్జాదారులకు సీసీరోడ్లు వేయించే ప్రముఖ ప్రజా ప్రతినిధికి ఇలాంటి అభాగ్యుల గోడు వినిపించదు కాబోలు.. గాజులరామారం లాంటి ప్రదేశంలో భూ కబ్జాదారులు వందల ఎకరాలు కబ్జా చేసినా..! రెవెన్యూ వ్యవస్థ గులాంగిరి చేస్తుందేకాని రోడ్డు సైడ్ ఇలాంటి వాళ్ళకు ఒక ఆధారం కల్పించే యోచన ఏమాత్రం ఉండదు.. జిల్లా యంత్రాంగం కూడా వందలాది ఎకరాలు ఎవరికో ఒకరికి ధారాదత్తం చేస్తేనే వాళ్ళకు నెమ్మదిగా ఉంటుంది.. ఇలాంటి ప్రజాస్వామ్యంలో, పనికిమాలిన వ్యవస్థలో మనం ఉంటున్నాం..** **కుత్బుల్లాపూర్, పెన్ పవర్, డిసెంబర్ 2:**

ఏ ఆధారం లేకుండా రోడ్డు పక్కన దుర్భర స్థితిలో..! షాపూర్ నగర్ ప్రధాన రహదారి, రంగా భుజంగా సర్కిల్ సమీపంలో, రోడ్డు పక్కన జీవిస్తున్న కుటుంబానికి చెందిన, గూడును..! రహదారి విస్తరణలో కోల్పోయిన ప్లాస్టిక్ కవర్ల గుడిసె కూడా తొలగించి దాదాపు నెల రోజులు కావస్తున్నా.. నేటికీ సాయం అందక పోవడంపై సిపిఎం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు..ఆ అభాగ్యుల కొద్దిపాటి సామాన్‌లపై ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని తన ముగ్గురు పిల్లలతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ జీవనం సాగిస్తున్న ఈ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏమీ అందడం లేదని కుత్బుల్లాపూర్ సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు.. తన భర్త అనారోగ్యంతో ఇదే రోడ్డుపక్క గుడిసెలో ఐదు సంవత్సరాల క్రితం చనిపోయాడు.. భార్య పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా తనకు పెన్షన్ రాలేదని ఉండడానికి ఇల్లు కావాలని ఆధార్ కార్డు ఓటర్ కార్డు జత చేసి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న ఈ



నిరు పేద కుటుంబానికి ఇవ్వలేని ప్రభుత్వ పాలకులు సిగ్గుపడాలని తిట్టిపోశారు.. సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ బాధితులతో కలసి ప్రజావాణి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్-25 ఉప కమిషనర్ నరసింహని కలిసి ఆ కుటుంబానికి ఇల్లు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడేవారికి స్ట్రాంగ్ మెసేజ్ ఇచ్చాం: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదివారం ( డిసెంబర్ 1, 2024 ) సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన మాలల సింహ గర్జన సభ సక్సెస్ మీట్ నిర్వహించారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఈ ప్రెస్ మీట్లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఎమ్మెల్యే వివేక్. మాలల హక్కుల సాధన కోసం జరిగిన మాలలసింహగర్జన సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింద న్నారు. ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో లక్షలాది మాలలు సభకు తరలి వచ్చి మాలల సత్తా చాటారని అన్నారు. అంబెద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడేవారికి ఈ సభ ద్వారా స్ట్రాంగ్ మెస్సేజ్ ఇచ్చామని అన్నారు.వర్షాన్ని కూడా లెక్క చేయకుండా.. మాలల ఐక్యతను చాటి చెప్పేలా సభను సక్సెస్ చేసిన మాల నాయకులూ, కులస్థులు ధన్యవాదాలు తెలిపారు

- దుండిగల్ మండలం బౌరంపేట్ సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూమిలో భారీ నిర్మాణంపై ఫిర్యాదు..
- ఎలాంటి అనుమతులు తీసుకో కుండా రెండెకరాల ప్రభుత్వ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణం..
- రెవెన్యూ ఎన్‌ఓసి, మున్సిపల్ పర్మిషన్‌పై సమాచార హక్కు చట్టం కింద కమిషనర్‌కి దరఖాస్తు..
- సమాచారం కోరినప్పటికీ స్పందించని మున్సిపల్ కమిషనర్ అంటూ కృష్ణారెడ్డి ఆరోపణలు..



దుండిగల్ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నేత పీసరి కృష్ణారెడ్డి..

# ప్రభుత్వ భూమిలో.. అక్రమ కట్టడం..

- దుండిగల్ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన బీజేపీ నేత పీసరి కృష్ణారెడ్డి..
- 70 ఏళ్ళుగా వ్యవసాయం చేసిన లావణ్ పట్టా భూమి రైతుల పేరు మీదకి ఇవ్వని సర్కార్..
- కార్పోరేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వ భూములు ధారాదత్తం చేస్తున్నారని కృష్ణారెడ్డి ఆగ్రహం..
- రైతులకు పట్టా పాసు బుక్కులు ఇవ్వలేని రెవెన్యూ అక్రమార్కులకు ధరణీ రిజిస్ట్రేషన్‌లు..

కాకులను కొట్టి గద్దలకు పెట్టిన చందంగా తయారైంది ప్రభుత్వ భూముల పరిస్థితి.. సుమారు 70 ఏళ్ళ క్రితం భూమిలేని నిరుపేదలకి వ్యవసాయ భూములను ఇచ్చిన సర్కారు.. అవే భూములను మళ్ళీ వెనక్కి తీసుకుని భూ కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్నారని సర్వత్రా ఆరోపణలు ఉన్నాయి.. నేతలు అధికారులు కుమ్మక్కై..! అటు రైతులకు ఇవ్వకుండా, ఇటు ప్రభుత్వ అవసరాలు తీర్చకుండా వేలకోట్లు విలువచేసే ప్రజల ఆస్తులను అప్పనంగా అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు బహిరంగంగానే కబ్జాదారులకు కట్టబెడుతుంటే..! బహుళ అంతస్తుల భారీ అక్రమ కట్టాడాలను మున్సిపల్ అధికారులు ప్రోత్సహించడం విశేషం.. ఇక దుండిగల్ మున్సిపాలిటీ అయినా..! దుండిగల్ గండిమైసమ్మ మండలంలో రెవెన్యూ అధికారులైనా జిల్లా ఉన్నతాధికారుల అండతో యధేచ్ఛగా భూములను కబ్జాదారులకు పట్టం కడుతున్నది నిత్యం చూస్తున్నాం.. రైతులకు పట్టా పాసు బుక్కులు ఇవ్వలేని రెవెన్యూ అధికారులు హైకోర్టు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు సైతం ధరణీ రిజిస్ట్రేషన్‌లతో నిస్సిగ్గుగా అక్రమార్కులకు కట్టబెట్టడం బరితెగింపుకు నిదర్శనం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 2:**

దుండిగల్ గండిమైసమ్మ మండల బౌరంపేట్ గ్రామ శివారు సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూమిని, 166/22 గా సృష్టించి ఎలాంటి రెవెన్యూ ఎన్‌ఓసి, మున్సిపల్ అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి సంబంధిత అధికారులు బహిరంగంగానే సహకరిస్తున్నారని బీజేపీ నాయకుడు పీసరి కృష్ణారెడ్డి దుండిగల్ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేశారు.. కాలేజీకి గాని బిల్డింగ్ కు గాని హెచ్ఎండిఏ, మున్సిపల్ నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా రెండెకరాల స్థలంలో బహుళ అంతస్తుల భవనం నిర్మించడం అధికారుల లంచగొండితనానికి నిదర్శనమని ఆరోపించారు.. ప్రభుత్వ భూమి ఆక్రమణ, అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణంపై సమాచార హక్కు చట్టం కింద మున్సిపల్ కమిషనర్ కె. సత్యనారాయణను కోరి నప్పటికీ మూడు నెల్లుగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, బెల్లం కొట్టిన రాయిలా..! దాటవేసే ధోరణితో వ్యవహరించారని కృష్ణారెడ్డి తెలిపారు.. అందుకే సంబంధిత 166 ప్రభుత్వ భూమిపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని దుండిగల్ తహశీల్దార్‌కి సోమవారం ఫిర్యాదు చేశారు..





## తక్షణ చర్యలకై తహశీల్దార్‌కి ఫిర్యాదు..

బౌరంపేట్ సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూమిలోని అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం.. రెవెన్యూ ఎన్‌ఓసి, మున్సిపల్ పర్మిషన్ లేకుండా, ప్రభుత్వ భూమిలో నిర్మించిన కాలెజీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దుండిగల్ తహశీల్దార్‌కను బీజేపీ నేత పీసరి కృష్ణారెడ్డి కోరడం జరిగింది.. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆస్తులకు, ప్రభుత్వ ఖజానాకు పెద్ద గండి పడుతుందని, వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు..

## రైతులకు పట్టా పాసు బుక్కులు ఇవ్వలేరు కానీ..!!

సామాన్య రైతులు గత 70 సంవత్సరాల నుండి మూడు తరలుగా దున్నుకొని జీవిస్తున్న వారి నుండి వెనక్కి తీసుకున్న సర్వే నెంబర్ 166 లావాణ్ పట్టా భూములు, రైతులకు దక్కడం లేదు, ఇంత వరకు ధరణిలో ఎక్కలేదు రైతు బంధు దిక్కు లేదు.. కానీ కబ్జాదారులకు ధారాదత్తం చేయటంలో అధికారులు ఆసక్తి చూపుతున్నారని..! రైతులను ఒక్కొక్కరుగా కొందరిని కాలి చేయించి..! కాకులను కొట్టి గద్దలకు పెట్టిన చందంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.. ఏళ్ళ తరబడి వ్యవసాయం చేసిన రైతు తన భూమిగా భావించి..! మూగ జీవులైన బర్లకోసం ఒకచిన్న షెడ్డు వేసుకుంటే కూల్చివేసే అధికారులు.. బడా బిల్డర్లకు, కార్పొరేట్ విద్యా సంస్థలకు, కొందరు నాయకులకు ఎలాంటి ఎన్‌ఓసి లేకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ప్రశ్నించారు..సంబంధిత సర్కారు స్థలంపై ఉన్నత స్థాయి సమగ్ర విచారణ జరిపించి ప్రజా ఆస్తులను కాపాడాలని కోరారు.. తాతలనాటి నుండి ఆధీనంలో ఉన్న రైతులకు కూడా ఎన్‌ఓసి లు ఇచ్చి పాసుపుస్తకాలు అందజేయాలనీ బౌరంపేట్ బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి, దమ్మగారి ప్రభాకర్ రెడ్డి నల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

## మండల కమిటి ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్ వరకు ర్యాలీ..







**జీడిమెట్ల, పెన్ పవర్, డిసెంబర్ 2:**సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతుబజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ పేద కార్మికుల, ఆసంఘటిత రంగాల కార్మికుల, తరఫున పోరాటం చేస్తున్న సిపిఎం జిల్లా మహాసభలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రెండు పడకల గదుల ఇల్లు స్థానికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.. గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి, ప్రభుత్వ నిర్బంధాన్ని కూడా లెక్కచేయకుండా జైల్లకు వెళ్లడానికి కూడా సిద్ధపడినట్లు ఆయన గుర్తు చేశారు.. సూరారం, గాజులరామారం, మెట్టుకానిగూడలో ఉన్న ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా చూడాలని అన్నారు.. పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి సాధించామని, ఈ ప్రాంతంలో ఉన్న భూకబ్జాదారులు నాయకుల మీద బెదిరింపులు దాడులకు కూడా వెనకడుగు వేయకుండా, భూ పోరాటం నిర్వహించామన్నారు. రాజీవ్ గృహకల్ప ఇందిరమ్మ ఇండ్లు సాధించిన ఘనత సిపిఎం పార్టీదేనని అన్నారు పేదల పక్షాన పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, రావుల స్వాతి, ఈ దేవదానం బి సత్యం డి కరుణాకర్, ఎండి జాకీర్ హుస్సేన్ మరియు పార్టీ సీనియర్ నాయకులు పి శంకర్, పార్టీ సభ్యులు ఆరిఫ్ బాబా, ఎస్కే ఖలీల్ మల్లారెడ్డి కే శీను యాదవ రెడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి..

- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది..
- ఉన్నత న్యాయస్థానానికి తెలిపిన పౌరహక్కుల తరఫు న్యాయవాది..
- కనీసం కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టమ్‌కి తరలించారని కోర్టుకి వివరణ..



**హైదరాబాద్, పెన్ పవర్, డిసెంబర్ 2:** ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది.. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ నేపథ్యంలో హైకోర్టు ఈ ఆదేశాలు జారీచేసింది.. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని..! పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.. భోజనంలో మత్తు పదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపారనిలి న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు.. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలున్నాయని, కనీసం కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం కోసం తరలించారని కోర్టుకు వివరించారు.. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరించారన్నారు.. అడవిలో పోలీసుల భద్రత దృష్ట్యా మృతదేహాలను వెంటనే ములుగు ఆస్పత్రికి తరలించినట్లు, ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు.. కాకతీయ మెడికల్ కళాశాలకు చెందిన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించామన్నారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీసినట్లులి చెప్పారు.. పోస్టుమార్టం ముగిసిన తర్వాత రేపటి వరకు మృతదేహాలను భద్రపర్చాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకుచూపించాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది

## ఓయో రూమ్స్‌ను ఈ మధ్య ఇలా కూడా వాడుతున్నారా..? గచ్చిబౌలి డీఎల్ఎఫ్ రోడ్ ఓయోలో ఘటన




**హైదరాబాద్ పెన్ పవర్:** ఓయో రూంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న కొరియోగ్రాఫర్‌ను, స్టాక్ మార్కెట్ అనలిస్ట్‌ను, ఆర్కిటెక్ట్‌ను, మరొకరిని సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. డిసెంబర్ 1న, ఆదివారం.. గచ్చిబౌలి డీఎల్ఎఫ్ రోడ్‌లోని ఓయో బొటిక్ హోటల్‌పై పోలీసులు రైడ్స్ చేశారు. ఈ రైడ్స్‌లో ఒక ఓయో రూంలో గంజాయి తీసుకుంటూ నలుగురు వ్యక్తులు అడ్డంగా దొరికిపోయారు. 18 గ్రాముల గంజాయిని, ఎల్ఎస్డీ పేపర్‌ను పోలీసులు సీజ్ చేశారు.బెంగళూరుకు చెందిన గులిపల్లి గంగాధర్ అనే స్టాక్ అనలిస్ట్, కన్హా మెహంతి అనే కొరియోగ్రాఫర్, ప్రియాంక రెడ్డి అనే ఆర్కిటెక్ట్, షాకీ అనే ప్రైవేట్ ఉద్యోగిని పోలీసులు ఈ కేసులో అరెస్ట్ చేశారు. వీరిలో గంగాధర్, మెహంతీని డ్రగ్ పెడ్లర్స్‌గా పోలీసులు గుర్తించారు. బెంగళూరులో ఉండే ఒక ఆఫ్రికన్ నుంచి ఈ డ్రగ్స్ తెచ్చుకున్నట్లు నిందితుడు తెలిపినట్లు సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్స్ టీం డీసీపీ డి శ్రీనివాస్ తెలిపారు. ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి ఆ నలుగురిలో ఒక నిందితుడైన కొరియోగ్రాఫర్.

## కేసీఆర్ ను రేవంత్ 'కలుపు మొక్క' అనడంపై కవిత స్పందన



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను సీఎం రేవంత్ రెడ్డి కలుపు మొక్క అని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. పీకేయడానికి కేసీఆర్ అంటే ఒక మొక్క కాదని... కేసీఆర్ ఒక వేగుచుక్క అని పేర్కొన్నారు. తెలంగాణను సాధించిన శక్తి కేసీఆర్ అని కొనియాడారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తే చూస్తూ ఊరుకోబోమని కవిత హెచ్చరించారు. ముఖ్యమంత్రి, మంత్రులు తిట్లతోనే పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలై పారేవని... ఇప్పుడు తిట్లు పారుతున్నాయని మండిపడ్డారు. రైతుబంధును శాశ్వతంగా తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

# శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో.. కార్తీక వనభోజనాలు..

## స్థానిక ఎమ్మెల్యే కే.పీ వివేకానంద, మాజీ మంత్రి వేణుగోపాలచారి హాజరయ్యారు..







**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, డిసెంబర్ 2:** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని ప్రశాంత వనం ఫారెస్ట్ బ్లాక్ పార్క్‌లో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్తీక వనభోజనం, ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద, మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలచారి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ. శ్రీనివాస్, సూరారం ఎస్సై వెంకటేశం ప్రభృతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బ్రాహ్మణ అభ్యున్నతి, సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. బ్రాహ్మణ భవనం కోసం స్థలం కేటాయించి వారికి భవన నిర్మాణానికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు. సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ బ్రాహ్మణులలో పేదవారు అధిక సంఖ్యలో ఉన్నారని, ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. త్వరలోనే విదేశాలకు వెళ్లిన బ్రాహ్మణ విద్యార్థులకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా నిధులు మంజూరు అవ్వడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ. శ్రీనివాస్, సూరారం ఎస్సై వెంకటేశంలు మాట్లాడుతూ కార్తీక మాసంలో వనభోజనాలు కార్యక్రమం ఫంక్షన్ హాళ్ళలో కాకుండా ఇలాంటి వనాలలో, ప్రకృతి వడిలో చేసుకోవడం, ఇందులో తాము పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందని

అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సభాధ్యక్షుత వహించిన శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ బ్రాహ్మణులు అంటే ఒక కులం కాదని అది ఒక వ్యక్తిత్వం అని పేర్కొంటూ తదనుగుణంగా తమ జీవన విధానం మార్చుకొని తమ పిల్లలకు ఆచార వ్యవహారాలు, విద్యాబుద్ధులు నేర్పించడం తో పాటు బ్రాహ్మణులంతా ఐకమత్యంగా ఉంటూ సమగ్రాభివృద్ధి సాధించాలని కోరారు. కార్తీక వనభోజనాలు సందర్భంగా వేదపండితులు జనమంచి శశికుమార్, సింహాచలం కార్తీకాచార్యులు, హరి రాఘవేంద్ర, రుద్రావర్జుల సాగర్ శర్మ లో ఆధ్వర్యంలో రుద్రసహిత శివలింగార్చన తో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం నవ్య, సమన్విత, సునీత ల సమక్షంలో చిన్నారులతో నృత్యాలు, పిల్లలకు, పెద్దలకు ఆటపాటలు ఎంతో చక్కగా నిర్వహించారు ఈ ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా గడిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

అనంతరం నిర్వాహకులు.. అతిథులను, దాతలు ముక్కామల హనుమంతరాయ శర్మ దంపతులను, సౌరవ్ సింగ్ ఠాగూర్ లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులను, ఆటపాటల్లో పాల్గొన్న వారిని, సంఘ సభ్యులందరినీ బహుమతులతో పాటు కృష్ణ తులసి మొక్కను బహుమతిగా అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, పరశురామశర్మ, గురజాడ రంగారావు, సంఘం సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, గీతా శ్రీధరాచార్యులు, హైమ శివభాస్కర్, , లక్ష్మీ సంజీవరావు, అచ్యుతుని ఫణీంద్ర, సాయి, భరత్, దుర్గానాగమోహన్, కోటేశ్వరరావు, మహిళా సభ్యులు మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, శ్రావణి, సూర్య సుందరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.







# ఓరుగల్లు కమలంలో కలహాలు...

**వరంగల్, డిసెంబర్ 2, పెన్ పవర్:** రుగల్లు బీజేపీలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్టీలోని నేతల మధ్య అంతర్గత విభేదాలు బయటపడుతున్నాయి. జిల్లా అధ్యక్షురాలు లేకుండానే మిగతా నేతలు కలిసి కాజీపేట్ రైల్వే కోచ్ పై సంబరాల కార్యక్రమం చేపట్టారు. ఈ మొత్తం వ్యవహారంపై అధినాయకత్వానికి కూడా ఫిర్యాదు అందినట్లు తెలిసింది. ఓరుగల్లు బీజేపీలో కొద్దిరోజులుగా కోల్డ్ వార్ నడుస్తోంది. పార్టీ జిల్లా అధ్యక్షురాలికి, ఇతర నేతలకు మధ్య అంతర్గ విభేదాల కారణంగా సయోధ్య కుదరడం లేదని తెలుస్తోంది. ఇందులో మాజీ ఎమ్మెల్యేలతో పాటు ఎలక్షన్స్ టైమ్ లో పార్టీ చేరిన నేతలంతా ఒక వైపుంటే.. పార్టీ జిల్లా అధ్యక్షురాలు మరో వైపున్నట్లు స్పష్టమవుతోంది. కాజీపేటలోని వ్యాగన్ మ్యానుఫ్యాక్షరింగ్ యూనిట్ ను కోచ్ ఫ్యాక్టరీ గా అప్ గ్రేడ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా.. సంబరాలు జరుపుకునే సందర్భంలోనే ఈ విషయం బయటపడింది. కొద్దిరోజుల్లోనే పంచాయతీ ఎలక్షన్స్ జరగనున్న తరుణంలో ఓరుగల్లు బీజేపీ నేతల తీరుపై చర్చ జరుగుతోంది. ఓ వైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఫీల్డ్ లో బలమైన క్యాడర్ ను కలిగి ఉన్న బీఆర్ఎస్ కు పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పోటీ ఇవ్వగలదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలిగా ప్రస్తుతం రావు పద్మారెడ్డి కొనసాగుతున్నారు. కొంతకాలంగా పార్టీని బలోపేతం చేస్తూ క్యాడర్ ను కాపాడుకునే ప్రయత్నం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ హయాంలో ఏ సందర్భం వచ్చినా నిరసనలు, ఆందోళనలతో పార్టీని జిల్లాలో యాక్టీవ్ చేశారు. దీంతో గత గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 10 కార్పొరేటర్ స్థానాలు గెలవడంలో కీలక పాత్ర పోషించారు. ఇంతవరకు బాగానే ఉండగా.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రావు పద్మారెడ్డి వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పోటీ చేసి ఓటమి చవి చూశారు. వరంగల్ వెస్ట్ నియోజకవర్గం జనరల్ స్థానం కాగా.. ఆ టికెట్ కోసం రావు పద్మారెడ్డితో పాటు మార్తినేని ధర్మారావు, చాడ శ్రీనివాస్ రెడ్డి, మరికొందరు నేతలు పోటీ పడ్డారు. కానీ అధిష్టానం రావు పద్మారెడ్డికి టికెట్ కేటాయించడంతో ఆశావహులంతా నిరాశకు గురయ్యారు. ఇదిలాఉంటే 2018లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ



నుంచి పోటీ చేసిన మార్తినేని ధర్మారావు 5,979 ఓట్లు సాధించగా.. గతంలో ఎన్నడూ లేనంతగా 2023 శాసనసభ ఎలక్షన్స్ లో రావు పద్మారెడ్డి 30 వేల మార్క్ దాటింది. మొత్తంగా 30,826 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచింది. కాగా పార్టీలో ఉన్న కొందరు నేతలు కూడా ఆమె ఓటమికి కారణమయ్యారనే టాక్ నడిచింది. అప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యేలంతా ఒక్కటయ్యారనే ప్రచారం జరుగుతోంది. ఆ తరువాత ఎంపీ ఎలక్షన్స్ జరగగా.. వరంగల్ ఎస్సీ రిజర్వ్ స్థానం కావడంతో బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన అరూరి రమేష్ కు పోటీ చేసే అవకాశం దక్కింది. ఎంపీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన కూడా మాజీల చెంతనే చేరాడనే ప్రచారం ఉంది. కాజీపేటలో నిర్మిస్తున్న వ్యాగన్ మ్యానుఫాక్షరింగ్ యూనిట్ ను కేంద్ర ప్రభుత్వం నవంబర్ 28న 'ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ'గా అప్ గ్రేడ్ చేసిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చిందన్న ఉద్దేశంతో 30వ తేదీన బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు జరిపేందుకు పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ నేతలకు కూడా సమాచారం ఇచ్చారు. ఇంతవరకు బాగానే ఉండగా.. పార్టీ జిల్లా అధ్యక్షురాలిని పక్కన పెట్టేసి 29వ తేదీనే ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన అరూరి రమేశ్, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, మాజీ మేయర్ రాజేశ్వరరావు, ఇతర నేతలంతా కోచ్ ఫ్యాక్టరీ నిర్మించనున్న అయోధ్యపురం స్థలాన్ని పరిశీలనకు వెళ్లారు. జిల్లా అధ్యక్షురాలు లేకుండానే కాజీపేట మీడియా పాయింట్ లో ప్రెస్ మీట్ కూడా నిర్వహించారు. వారితో పార్టీ జిల్లా అధ్యక్షురాలు కనిపించకపోవడం పట్ల చర్చ జరగగా.. 30వ తేదీన రావు పద్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సంబరాల కార్యక్రమాన్ని రద్దు చేశారు. దీంతో పార్టీలో అంతర్గత విభేదాలున్నాయనే విషయం బయట పడింది. కోచ్ ఫ్యాక్టరీ సంబరాలతో బీజేపీలో విభేదాలు బయట పడగా.. తనను కాదని పాలాభిషేకాలు, ఇతర సెలబ్రేషన్స్ నిర్వహించిన నేతల పట్ల రావు పద్మారెడ్డి అసంతృప్తిగా ఉన్నట్లు తెలిసింది. జిల్లా అధ్యక్షురాలి ప్రొటోకాల్ పాటించకుండా తనకు ప్రాధాన్యం ఇవ్వకుండా సంబరాలు జరిపిన విషయాన్ని రావు పద్మారెడ్డి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అందరూ కలిసి ముందుకెళ్లాలని సూచించినట్లు సమాచారం. ఇదిలాఉంటే పార్టీ జిల్లా నేతల మధ్య అంతర్గత విభేదాలు.. క్షేత్రస్థాయిలో సరైన నాయకత్వం లేదనే అభిప్రాయాలు వినిపిస్తుండగా.. పంచాయతీ ఎన్నికల్లో పార్టీ ఏమాత్రం ప్రభావం చూపుతుందోననే చర్చ జరుగుతోంది. ఇప్పటికే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, రూట్ లెవల్ లో బలమైన క్యాడర్ తో బీఆర్ఎస్ పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం అవుతుండగా.. బీజేపీ పరిస్థితి ఎలా ఉంటుందోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# చెంచుల జీవన స్థితిగతులను మారుస్తాం

**నాగర్ కర్నూలు పెన్ పవర్:** అడవులను రక్షిస్తూ నే అడవులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న చెంచుల జీవన స్థితిగతులను మార్చేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, శ్రీ శివు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ నల్లమల్ల అడవి ప్రాంతంలో నీ చెంచులకు సిపిఎం ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరితగతిన అంతరించిపోతున్న ఆదిమ జాతి చెంచు బిడ్డలను రక్షించుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. అడవులను రక్షించడంతోపాటు అడవిని నమ్ముకుని జీవిస్తున్న చెంచులకు కావలసిన కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అమ్రాబాద్ నల్లమల్ల ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలను టూరిజం హబ్ లోకి తీసుకువెళ్లి సీఎం రేవంత్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో అభివృద్ధి చేయడంతో పాటు స్థానిక చెంచు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. మల్లెల తీర్థం పర్యాటక ప్రాంతాన్ని ఆమె సందర్శించారు. నల్లమల్ల కు వచ్చిన మంత్రి సీతక్కకు స్థానిక ఆదివాసి గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు..

## కెన్ స్టార్ నౌకను ఎందుకు తనిఖీ చేయలేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**రెండు రోజుల క్రితం కాకినాడ పోర్ట్ నుండి ఆఫ్రికా కంట్రీకి రేషన్ బియ్యం నౌకల ద్వారా అక్రమ రవాణా కు పాల్పడుతున్న 32వేల టన్నుల నౌకను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సీజ్ చేయమనటం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ కాకినాడ పోర్ట్ లో 42 వేల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న కెన్ స్టార్ నౌకను ఎందుకు తనిఖీ చేయలేదు అని మాజీ మంత్రి పేర్ని నాని విమర్శించారు.

కెన్ స్టార్ తనిఖీ చేయకపోవడానికి గల కారణం వేల్పూరి శ్రీనివాసరావు ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వియ్యంకుడు కావడమే. వేల్పూరి శ్రీనివాస్ అక్రమంగా తరలిస్తున్న 42000వేల టన్నులు బియ్యం ఉప ముఖ్యమంత్రి దృష్టికి రాలేదా...కస్టమ్స్ అధికారులు, పోర్ట్ అథారిటీ అధికారులు పక్కనే ఉన్న నౌకలోకి వెళ్లడానికి పర్మిషన్ ఇవ్వట్లేదు అనటం హాస్యాస్పదమని అన్నారు

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ లంచ్ మీటింగ్ కు హాజరయ్యారు. కాకినాడ పోర్టులో బియ్యం అక్రమ రవాణాపై ముఖ్యమంత్రితో పవన్ చర్చించారు. తాజా రాజకీయ పరిణామాలు, రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై చర్చించే అవకాశం ఉంది. తన ఢిల్లీ పర్యటన విశేషాలను ఉపముఖ్యమంత్రి చంద్రబాబుకి వివరించారు. సోషల్ మీడియా కేసులు, నామినేటెడ్ పదవులపైనా ఇద్దరూ చర్చించారుర.

## రేషన్ బియ్యం తరలించడంవేనుక పెద్ద మాఫియా వైఎస్ షర్మిలా రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో పిడిఎస్ రైస్ విదేశాలకు తరలించడం పెద్ద మాఫియా. ఇదో జాతీయ స్థాయి కుంభకోణమని ఏపీసీసీ ఛీఫ్ షర్మిల అన్నారు. పేదల పొట్టకొట్టి 48 వేల కోట్ల రూపాయల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తినేసిన దోపిడీ. తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు.. రేషన్ బియ్యం స్మగ్లింగ్ వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉంది. కింద నుంచి ఉన్నత స్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉంది. ఎవరికి దక్కాల్సిన వాట వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్ళుమూసుకుంది. గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అయ్యిందంటే మన చెక్ పోస్టుల పని తీరు ఏంటో అంచనా వేయొచ్చు. ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అక్రమ బియ్యాన్ని పట్టేందుకు మీరు బోట్లు వేసుకొని సముద్రంలో హడావిడి చేయడం కాదు. నిజాలు నిగ్గు తేల్చండి. పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా పోర్టు దాకా ఎలా చేరుతుంది ? మూడేళ్లలో 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యాన్ని ఎలా సేకరించారు ? దీని వెనకున్న బియ్యం దొంగలెవరు ? రూ.48 వేల కోట్లు ఎవరెవరు తిన్నారు ? అప్పటి ప్రభుత్వ పెద్దలకు బియ్యం మాఫియాతో సంబంధాలు ఉన్నాయా ? తీగ లాగితే వెనకున్న డొంక ఎక్కడ ? మిల్లర్ల చేతివాటం ఉందా ? రేషన్ డీలర్ల మాయాజాలమా ? అనునిత్యం తనిఖీల సంగతి ఏంటి ? నిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని అన్నారు.

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కమిటీ వేయాలి. లేదా కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ తో విచారణ జరిపించాలి. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణమ్మ. ధాన్యాగారానికి భాండాగారం. ప్రపంచానికి అన్నం పెట్టే మన రాష్ట్రాన్ని రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మార్చారు. ఆరుగాలం కష్టించి పడించే రైతుకు దక్కేది కన్నీళ్లు అయితే, బియ్యం అక్రమార్కులకు దక్కుతున్నవి కాసులు. ఇది మన రాష్ట్ర దుస్థితి అని అన్నారు.

## వాజేడు ఎస్సై ఆత్మహత్య

**ములుగు పెన్ పవర్::** ములుగు జిల్లాలో మరో విషాద సంఘటన జరిగింది. వాజేడు ఎస్సై హరీష్ ఆత్మహత్య చేసుకున్నాడు. సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ముళ్లకట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్ లో ఘటన జరిగింది. కుటుంబ కలహాలు కారణమా..? వరుస ఘటనలతో మానసిక ఒత్తిడి తో ఆత్మహత్య..? అనే అనుమానాలు వున్నాయి. సోమవారం ఉదయం 6 గంటలకు తన డ్రైవర్ కి ఎస్సై హరీశ్ కాల్ చేసాడు. తనను హోటల్ నుండి పిక్ అప్ చేసుకొమ్మని చెప్పాడు. డ్రైవర్ వచ్చే వరకే తుపాకీతో కాల్చుకున్నాడు. అంతకుముందు హరిశ్, మరో అమ్మాయి గోడవపడ్డట్టు, తనను వదలిపెట్టాలంటూ హరీష్ బ్రతిమిలాడినట్లు ఆమె ససేమిరా అనడంతో మనస్తాపానికి గురై కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.

## కన్నడ సీరియల్ నటి శోభిత ఆత్మహత్య.

**హైదరాబాద్ పెన్ పవర్:** కన్నడ సీరియల్ నటి శోభిత ఆత్మహత్య చేసుకుంది. గాచ్చిబౌలి లోని తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది పెళ్లి అనంతరం సినిమా, సీరియల్స్ కి శోభిత దూరంగా వుంది. శోభిత మృతి పై పలు అనుమానాలు వ్యక్తంమవుతున్నారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తుఫాన్ ఎఫెక్ట్.. విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫెంగల్ తుఫాన్ కారణంగా చెన్నైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ మధ్యలో చెన్నై ఎయిర్పోర్టులో ల్యాండ్ అయ్యేందుకు ట్రై చేసిన ఇండిగో విమానం తృటిలో ప్రమాదాన్ని తప్పించుకుంది. గాలుల తీవ్రతకు కుదుపునకు గురవుతున్నట్లు కనిపించిన ఫ్లైట్, ల్యాండింగ్ సాధ్యం కాక గాల్లోకి లేచింది. వెనుక భాగం రన్వేకు తాకేలా కనిపించినా లక్కీగా ప్రమాదం కాలేదు. తుఫాన్ దృష్ట్యా మంగళవారం వరకు చెన్నై ఎయిర్ పోర్టుకు రాకపోకలను అధికారులు నిలిపివేశారు.

## 17,85,000 విలువగల అరవై కిలోల గంజాయి ని పట్టుకున్న సైబరాబాద్ యస్ఓటీ పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** సైబరాబాద్ యస్ఓటీ పోలీసులకు నమ్మకమైన సమాచారం అందడంతో చందానగర్ పోలీసులతో కలిసి ఒరిస్సా నుండి వస్తున్న మహీంద్రా కారును చందానగర్ లోని గంగారం చెరువు వద్ద ఆపి లోపల తనిఖీ చేసి కార్ ఇంజన్ లో ఉన్న కాళి స్థలం లో అలాగే కార్ డోర్ లలో దాచి ఉంచిన 60 కిలోల ప్యాకెట్లను (విలువ రూ17,85,000) స్వాధీనం చేసుకున్నారు. చమన్, శివ్వంపేట ఉమాకాంత్,అర్జున సాయి కృష్ణ లను అదుపులోకి తీసుకున్నారు. రాకేష్ ఏ దాస్ పరారీలో వున్నాడు.

## వ్యవసాయ కూలీ కుమార్తె జడ్జి గా ఎంపిక

**హైదరాబాద్ పెన్ పవర్:** జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన మొగురం గాయత్రి ఆంధ్రప్రదేశ్‌లో సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. అక్కడి హైకోర్టు నిర్వహించిన పరీక్షల్లో రెండోసారి పరీక్ష రాసిన గాయత్రి ఈనెల 27న వెలువడిన ఫలితాల్లో సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన మొగురం మొండయ్య, లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు గాయత్రి ఉన్నారు. తండ్రి వ్యవ సాయ కూలీగా గ్రామంలోనే పనిచేస్తున్నారు. కూతురిని కాకతీయ యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ, ఉస్మానియాలో ఎల్ఎల్ఎం చదివించారు. ఏపీ హైకోర్టు నిర్వహించిన సివిల్ జడ్జి పోటీ పరీక్షలకు తొలిసారి హాజరైన గాయత్రి అప్పుడు విజయం సాధించలేకపోయారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి ....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

కలెక్టరేట్ లో చేయూత పింఛనులు, సదరం సర్టిఫికెట్ లకు సంబంధించిన దరఖాస్తు, ఫిర్యాదుల సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి పరిశీలించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ఆదేశించారు.గ్రీవెన్స్ సెల్ లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు లోన్ల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, వీటిని పరిష్కరించి లబ్ధిదారులకు రుణాలు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తు నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.

బోనకల్ మండలానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధులు మండల కేంద్రంలో ఉన్న 3 మద్యం దుకాణాలలో మద్యం అధిక రేట్లను అరికట్టాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం నగరం వేణుగోపాల్ నగర్ కు చెందిన ఎం. వెంకట నరసమ్మ తన ఇంటికి ఆన్ లైన్ పన్ను జనరేట్ కావడం లేదని, తమ ఇంటి నెంబర్ కూడా తప్పుగా నమోదు అయిందని, వీటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

తిరుమలాయపాలెం మండలం రమణ తండా కు చెందిన ఎం. సునీత ఆశ వర్కర్ గా పని చేస్తున్నానని, ఆరోగ్య సమస్యల వల్ల మధ్యలో విధులకు హాజరు కాలేదని, ప్రస్తుత ఆరోగ్యం కుదుటపడిందని తనకు మరోసారి ఆశ వర్కర్ గా విధులలో చేర్చుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లిలో బహిరంగ సభ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ నెల 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద లక్ష మందితో యువ శక్తి బహిరంగ సభ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధి రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి సభాస్థలి ప్రాంగణాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి పరిశీలించి సభా స్థలం లో చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికలలో తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, గత సంవత్సర కాలంలో తెలంగాణ రైతులు ఎస్సీలు ఎస్టీలు, అణగారిన వర్గాలు, మహిళల మేలు కొరకు ప్రభుత్వం పని చేసిందని అన్నారు. యువతకు ఉపాధి వేగవంతంగా కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. డిసెంబర్ 4న పెద్దపల్లి వేదికగా యువశక్తి కార్యక్రమం పేరుతో బహిరంగ సభ నిర్వహించి గ్రూప్ 4 అభ్యర్థులు, ఇతర పరీక్షలలో ఎంపికై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వంలో పోలీసులు టీచర్లు ఇంజనీర్ గ్రూప్ 1, గ్రూప్ 4 వదలవు అన్ని విభాగాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తున్నామని, అదే కాకుండా ప్రైవేట్ సంస్థలో



యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ, టాస్క్ సెంటర్ వంటివి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, వీటి ద్వారా ఏర్పాటయ్యే ఐటి, ఫార్మా, మొదలగు రంగాలలో వచ్చే పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, గృహజ్యోతి కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 1.53 కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రకటించడంతో ప్రైవేట్ లో అధిక ధరకు సన్న రకాల అమ్ముడు పోతున్నాయని అన్నారు. 40 లక్షల మంది రైతులకు దాదాపు 35 నుంచి 40 వేల కోట్ల ఆదాయం రానుందని అన్నారు. రైతు రుణమాఫీ కింద 4 విడత లలో 24 లక్షల మంది రైతులకు 22 వేలకోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. రైతు బీమా పథకం కొనసాగిస్తున్నామని, పంటల బీమా పథకాన్ని సైతం ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నందున డిసెంబర్ 4న జరిగే సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నిన్న ప్రభుత్వం 2740 కోట్లు విడుదల చేసి మరో మూడు లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి చేసిందని అన్నారు.

గత ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించ లేకపోయిందని, ప్రతిపక్షాలు అనేక ఆటంకాలు సృష్టించిన ప్పటికీ విజయవంతంగా పరీక్షలు నిర్వహించామని అన్నారు. డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున రైతులు, యువత మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని , స్థానిక ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, , రెవెన్యూ డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.